తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
14 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# బీఆర్ఎస్‌కు గుడ్ బై

## నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ రాజీనామా



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్13 (జనంసాక్షి) :** నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ శనివారం బిఅరెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతో పాటు పదిహేను మంది కౌన్సిలర్లు సైతం రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్ కు పంపినట్లు ఆయన తెలిపారు. త్వరలో తాను ఏపార్టీలో చేరేది కౌన్సిలర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నిర్మల్ నియోజక వర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, ఎంపిపిలు, సర్పంచ్ లు, పార్టీకి బై బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు..నిర్మల్ లో ఇప్పటికే దాదాపు బిఅరెస్ పార్టీ ఖాళీ అయింది. మున్సిపల్ చైర్మన్ రాజీనామాతో మాజీ మంత్రి అల్లోలకు భారీ షాక్ తగిలినట్లయింది.



# మిర్చి రైతు విలవిల



- తెగుళ్లతో తగ్గిన దిగుబడి..
- ఆశించిన ధర లేక ఆవేదన..
- పెట్టుబడి కోసం పెరిగిన అప్పులు..



***ఈ ఏడాది గంపెడాశతో మిర్చి తోటలు సాగు చేసిన రైతులకు నిరాశ మిగిలింది. ఓ వైపు తెగుళ్లతో పంట దిగుబడి తగ్గితే మరోవైపు మార్కెట్ లో మిర్చి ధర పడిపోవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. దీంతో ఏం చేయాలో తోచక రైతులు విలవిల లాడుతున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి మిర్చి పంటను సాగు చేసిన రైతులకు ఈ సారి పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు.***

*- జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ ఏడాది మొత్తం 15,957 మంది రైతులు 24,400,29 ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశారు. అయితే జిల్లాలో మిర్చి పంట సాగు పెరుగుతున్నా ఈ ఏడాది ఆశించిన స్థాయిలో ధర లేకపోవడం రైతులను కుదేలు చేసింది. ఆశించిన దిగుబడి వస్తుందని అందినకాడల్ల అప్పు తెస్తే చివరికి అప్పులే మిగిలాయి. మిర్చిపంటలో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగుచేస్తే ఎండు తెగుళ్లు, నల్లితో పాటు వివిధ రకాల తెగుళ్లు, భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు అందకుండా పోవడం పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. పంట దిగుబడి తగ్గినా మిర్చి ధరలు ఆశించిన స్థాయిలో ఉంటాయనుకుంటే అమాంతంగా ధరలు కూడా పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి డిమాండ్ లేకపోవడంతో అమాంతంగా ధరలు పడిపోయాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నప్పటికీ, రైతులు మాత్రం చేసేది లేక నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. మిర్చి పంటలో ఆది నుంచి తెగుళ్ల బెడద, దానికి తోడుగా బోర్లు, బావులు ఎండిపోవడంతో సకాలంలో సాగునీరు మిగతా 2లో..

**జయశంకర్ జిల్లాలో మిర్చి పంట సాగు వివరాలు**

| మండలం | ఎకరాల్లో |
|---|---|
| భూపాలపల్లి | 3,068.39 |
| చిట్యాల | 3,257.15 |
| గణపురం | 1,646.37 |
| మొగుళ్లపల్లి | 2,400.10 |
| రేగొండ | 4,779.28 |
| టేకుమట్ల | 1,541.27 |
| కాటారం | 147.27 |
| మహాదేవపూర్ | 4,047.04 |
| మల్హర్ | 2,139.25 |
| మహాముత్తారం | 519.73 |
| పలిమెల | 850.24 |

# జలం కోసం భగీరథ ప్రయత్నం

- పంటలు కాపాడుకునేందుకు తంటాలు

**కాటారం, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** కాటారం మండలం మానేరు నది వెంట నది వెంట కనిపిస్తున్న దృశ్యాలు గంగారం దామరకుంట విలాసాగర్ రైతులు నదిలో ఏదో ఒకచోట బోర్డు వేస్తూ నే ఉంటున్నారు ఒక చోటు నుండి ఒకచోట కాకపోతే నీరు దొరికేవరకు బోర్లు వేస్తూనే ఉన్నారు మానేరులో ఒక రైతు 5 నుంచి 10 బోర్ల వరకు నిత్యం పోరాడుతున్నారు పంట చేతికొచ్చేది అసలు నీరు లేకపోవడం వలన పగలు రాత్రి అని తేడా లేకుండా రైతులు మానేరు నదిలోనే ఉంటున్నారు ఈ నిత్య పోరాటంలో ఆశలు గల్లంత అవుతున్నాయి దేవుడు కరుణించి ఏదో ఒకరోజు వర్షం పడితే బాగుంటుందని ఇంతకుముందు అన్నారం బ్యారేజీలో గతంలో నీరు ఉండడం వలన నీటిమట్టం పెరిగి ఉండేది ఇప్పుడు బ్యారేజీలో నీరు లేకపోవడం వలన నీటిమట్టం తగ్గి బోర్లు ఎండిపోయినాయి ఈ యాసంగి పంట చేతికి వచ్చే దశలో రైతు ఏడ్చే కాలం వచ్చింది ఈ నిత్య పోరాటంలో రైతు జీవన విధానం అప్పుల బాధ పిల్లల చదువులు నెట్టుకోలేని పరిస్థితిలో ఎదురవుతున్నాయి పరిస్థితిలో ఎదురవుతున్నాయి ప్రభుత్వం దయ తలచి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# టెక్స్ట్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకావిష్కరణ




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** హనుమకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యా సంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో పనిచేయుచున్న డాక్టర్ బి ఎస్ శరవణభవ మరియు డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు చే రచించబడిన టెక్స్ట్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ అనే పుస్తకావిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి చంద్రశేఖర్ సూపర్ ఇంటెండెంట్ ఎంజీఎం హాస్పిటల్ వరంగల్, అతిథులుగా ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, శ్రీదేవి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి మమతా రెడ్డి ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ మానస సౌమ్య ప్రొఫెసర్ గాద సమ్మయ్య డీన్ యుసిపిఎస్సి కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై నరసింహారెడ్డి డాక్టర్ చందుపట్ల దేవేందర్ రెడ్డి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వాగ్దేవి విద్యాసంస్థలు డాక్టర్ సిహెచ్ వాహినీ దేవి అకాడమిక్ డైరెక్టర్ వాగ్దేవి కళాశాలలు ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. మొదట ప్రెసిడెంట్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి అతిథులు అందరిచే జ్యోతి ప్రజ్వలన గావించి అతిథులతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించినారు. సభను ఉద్దేశించి ప్రసంగించినారు. ముఖ్య అతిథి డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ పుస్తక ఆవిష్కరణ అనేది చాలా కష్టంతో జ్ఞానంతో కూడుకున్నదని కొందరికే సాధ్యమవుతుందని డాక్టర్ బి ఎస్ శరవణ భవ మరియు డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు రచించిన టెక్స్ట్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకం మెడికల్, ఫార్మసీ ఇంకా ఎన్నో రంగాల వారికి ఉపయోగకరంగా ఉన్నదని దీనివల్ల వచ్చిన జ్ఞానాన్ని విద్యార్థినీ విద్యార్థులు ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఉపయోగించుకోవాలని కొనియాడినారు. డాక్టర్ మమతారెడ్డి డాక్టర్ మానస సౌమ్య డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం భద్రకాళి శేషు, శ్రీదేవి , ప్రొఫెసర్ వాసుదేవ మూర్తి, ప్రొఫెసర్ జె వెంకటేశ్వరరావు గారు ప్రిన్సిపల్ తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ శరవణ భవను వెంకటేశ్వర్లు ను అభినందించారు. వరంగల్ ప్రముఖ ఫార్మసీ కళాశాలల ప్రధానాచార్యులు డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ ఎన్ రఘునందన్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ కమల్ యాదవ్, డాక్టర్ బొమ్మ రమేష్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ బాబురావు, డాక్టర్ ఎ శేషాచలం ప్రిన్సిపల్ వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, డాక్టర్ సంపత్ రెడ్డి ప్రిన్సిపల్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ, మరియు హెచ్ఓడీలు డాక్టర్ వైస్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రెడ్డి సునీల్, డాక్టర్ జి హేమలత, డాక్టర్ డి కుమార్ స్వామి, డాక్టర్ పి గిరిజ, డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ మహేష్, డాక్టర్ ఏ. మకరంద, వి రశ్మిత, రాగిణి, శ్రీలేఖ, టి రజని, కే శరణ్య, భవాని, ఎం. మాధవి, ఎం. శృతి, సుమలత, విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని శరవణభవను మరియు ఈ వెంకటేశ్వర్లను అభినందించినారు. కళాశాల యాజమాన్యం డాక్టర్ శ్రీ దేవేందర్ రెడ్డి మరియు డాక్టర్ వాహిని దేవి శరవణ భవను వెంకటేశ్వర్లను అభినందిస్తూ ఇంకా ఎన్నో ఇలాంటివి సాధించాలని ప్రశంసించినారు.


# భారత రాజ్యాంగాన్ని రక్షించడమే మహనీయులకు సరైన నివాళి

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** వరంగల్ భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చింతమల రంగయ్య అన్నారు. శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేతి వృత్తుదారులు సామాజిక ప్రజాసంఘాల తో మహనీయుల జయంతి , జన జాతర జిల్లా సదస్సు కార్యక్రమం వరంగల్ రైల్వే స్టేషన్ రోడ్ బాపూజీ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ అధ్యక్షత వహించగా చింతమల రంగయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఅరూరి కుమార్ కేజీ కేఎస్ జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి చిరు వ్యాపారస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జెల లింగమూర్తి, ఎస్ కె ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం



సుధాకర్ తదితర వక్తలు పాల్గొని సందేశాలిచ్చారు. ఈ సందర్భంగా సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ. భారత రాజ్యాంగాను రద్దు చేయడానికి అనేక కుట్రలు జరుగుతున్నాయని, 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టేందుకు నేటి పాలకులు ప్రయత్నిస్తున్న విధానాలను తిప్పికొట్టాలన్నారు,మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని,జిల్లాలో ఉన్న సామాజిక ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఉద్యమించాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు అవుల ఉదయ్ కుమార్.పోదేటి దయాకర్. ఇమ్మడి శ్రీనివాస్,కొంగర వరుణ్, రాజేష్, సింగారపు సుమన్, ఇనుముల ఎలిషా ఐద్వా జిల్లా, ఉపాధ్యక్షురాలు, రంగరాజు విజయ,భాషావక సంగీత, మడిపోజు అనిల్, ఎలీషా, శివ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతు విలవిల..



అందక పంట దిగుబడి తగ్గినట్లు బాధిత రైతులు చెబుతున్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటాలు మిర్చికి రూ.20 వేల నుండి రూ.23 వేల వరకు ఉండగా ప్రస్తుతం క్వింటాలు మిర్చికి రూ.5వేల నుండి రూ.10వేల వరకు మాత్రమే ఉండడంతో రైతులు దిగులు చెందుతున్నారు. మిర్చి సాగు చేసిన రైతులకు ప్రతి ఏటా కష్టాలు తప్పడం లేదు. పూత, కాత దశలోనే పంటలకు తెగుళ్ల సోకి, పంట దిగుబడి ఎకరాకు 40 నుంచి 50 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, 10 నుంచి 15 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తుంది.

తెగుళ్లకు తోడుగా బోర్ మోటార్లు వట్టిపోవడంతో దిగుబడి తగ్గినట్లు రైతులు చెబుతున్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటాలు మిర్చికి రూ.21 వేల నుంచి రూ.23 వేల వరకు ఉండగా ప్రస్తుతం క్వింటాలు మిర్చికి రూ.5వేల నుంచి రూ.12వేల వరకు మాత్రమే ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. దీంతో ఎర్ర బంగారాన్ని సాగు చేసిన రైతులకు కష్టాలు తప్పడం లేదు. పూత, కాత దశలోనే పంటకు ఎండు తెగులు, నల్లి, విల్ట్ తదితర వైరస్ లు సోకింది. ఎకరాకు 40 నుంచి 50 క్వింటాళ్లు రావాల్సి ఉండగా 10 నుంచి 15 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేకుం డా పోయిందని రైతులు వాపోతున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామికు ఘనస్వాగతం



**చెన్నూర్, ఏప్రిల్, 13 (జనంసాక్షి) :** నియోజక వర్గంలోని భీమారంలో గృహప్రవేశానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ నాయకులు పుష్ప గుచ్చమిచ్చి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోడేటి రవి, భూక్య లక్ష్మణ్, మంతెన సమ్మయ్య, పున్నం చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి వార కళ్యాణం

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిలుపూరు గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానము నందు శనివారం శ్రీ స్వామి వారి వార కళ్యాణము అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులు కళ్యా ణాన్ని కన్నులపండుగగా తిలకించారు.వివిధ గ్రామాల నుండి పట్టణాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.శ్రీ స్వామివారి కళ్యాణానంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న , ఆలయ ఉత్సవ కమి టీ చైర్మన్ మామిడాల యాదవ రెడ్డి, ప్రధాన అర్చకులు బి రవీందర్



శర్మ, అర్చకులు సౌమిత్రిశ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్, కృష్ణ, శేఖర్, మహేష్, అన్నదాన దాతలు ధర్మసాగర్ కు చెందిన గద్వాల రవి – శ్రీకన్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ల పై కొరడా తప్పదు

● **మున్సిపల్ చైర్మన్ రాజూర సత్యం**

**ఖానాపూర్ ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వెంచర్లు వేసినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించే ప్రసక్తే లేదని మునిసిపల్ చైర్మన్ రాజూర సత్యం అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ పాలకవర్గంపై కావాలనే దుష్ప్రచారం చేసేందుకు కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోవద్దని వినియోగదారులకు సూచించారు. ఆయన వెంట వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ కిషోర్ లతో పాటు నాయకులు పరిమి సురేష్, జన్నారం శంకర్, షబ్బీర్ పాషా లు ఉన్నారు.

## మాల మహానాడు మండల అధ్యక్షులుగా తోకల రమేష్



**చెన్నూర్, ఏప్రిల్, 13 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బురుగు వెంకటేశ్వర్ మంచి ర్యాల జిల్లా అధ్యక్షులు కుంబల రమేష్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడుగా తోకల రమేష్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల అభివృద్ధి కొరకు హక్కుల కోసం కుల సంఘం ఆధ్వర్యంలో పోరాడడానికి సర్వదా కృషి చేస్తానని తెలిపారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**పాలకుర్తి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం, పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడూరు గ్రామం చింతల్ ఏరియా మరియు గూడూరు చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు వాహనాల తనిఖీలు చేయనైనది. తనిఖీల్లో భాగంగా సరియైన వాహన పత్రాలు లేనటువంటి వాహనాలను, నంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి వాహన యజమానులకు



మరియు డ్రైవర్లకు వాహన పత్రాల యొక్క ఆవశ్యకత, రోడ్డు ప్రమాదాల నివారణ పై తగు జాగ్రత్తలు, మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్ , ఎస్సై-2 లింగారెడ్డి, సీఆర్పీఎఫ్ సిబ్బంది,పోలీస్ స్టేషన్ సిబ్బంది కుమారస్వామి, శ్రీనివాస్, భాస్కర్, సంపత్, మారయ్య పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడి



**ఏటూరునాగారం, ఏప్రిల్ 13(జనంసాక్షి) :** మండల కేంద్రంలో మహేష్ గీతే ఐపిఎస్ ఏఎస్పీ ఆధ్వర్యంలో, ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ కానిస్టేబుల్స్ సుధాకర్, గోపి, సదానందం, నాగలక్ష్మి, సుమలత సిబ్బందితో కలిసి ఏటూరు నాగారం గ్రామానికి చెందిన భూక్యా సునీత వైఫ్ ఆఫ్ కిరణ్ ప్రజలకు అక్రమ వడ్డీకి డబ్బులు ఇస్తూ, అధిక వడ్డీలు వసూలు చేస్తూ వడ్డీ వ్యాపారం చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆమె ఇంట్లో సెర్చ్ వారెంట్ మరియు ఇద్దరు పెద్దమనుషుల సమక్షంలో వారి ఇంటికి వెళ్లి సోదా చేయగా ఆమె ఇంట్లో ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, చెక్కులు, భూమి పత్రాలు, నాలుగు లక్షల 57,410 రూపాయల నగదు లభించాయి. ఆమె ఏలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ వడ్డీలకు డబ్బులు ఇస్తూ ప్రజల వద్ద అధిక వడ్డీ వసూలు చేస్తున్న ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందజేత



**కాసిపేట, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :** మల్కేపల్లి గ్రామంలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గిరిజనుడు కుడిమేత రాంచందర్ ఇల్లు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టల తో మిగిలిపోగా వారికి శనివారం రోజున మందమర్రి ,సిఐ శశిధర్ రెడ్డి, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు కలిసి రాంచందర్ కుటుంబానికి నిత్యవసర సరుకులు 50 కిలోల బియ్యం, 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**



**టేకుమట్ల, ఏప్రిల్13 (జనంసాక్షి) :** టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు.సందర్భంగా రికార్డులను, కేసుల పురోగతిని పరిశీలించారు. స్థానిక ఎస్ఐ గోగికారి ప్రసాద్ ను సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.నూతన పోలీస్ స్టేషన్ కు కావలసిన మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించారు.అనంతరం గర్మిళ్లపల్లి గ్రామ శివారులోని మానేరు వాగును సందర్శించి అక్రమ ఇసుక రవాణా చేసే ప్రదేశాలను గుర్తించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, పోలీస్ ఆదేశాలను ధిక్కరించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తులను చట్టం పరిధిలో శిక్షిస్తామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తుల తీరు మారకుంటే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు,చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు విజయవంతం చేయాలి

- ఈనెల 14 నుంచి 20 వరకు వారోత్సవాలు
- జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి
- విలేకరుల సమావేశంలో వెల్లడి



వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనం సాక్షి) : జాతీయ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14నుండి 20వ తేదీ వరకూ వరంగల్ డివిజన్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్ రెడ్డి అన్నారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారుశనివారం వరంగల్ మట్టెవాడ లోని అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ 14వ తేదీన విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక శాఖ అమరులకు నివాళు లు అర్పించడం, 15వ తేదీన అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్, 16న అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం, 17వ తేదీన ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాల నివారణ పద్ధతులపై కార్యక్రమాలు, 18వ తేదీన పెట్రోల్ బంకులు, గ్యాస్ గోదాముల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన అంశాలపై అవగాహన, ప్రదర్శన, 19న వివిధ విద్యాసంస్థలు, షాపింగ్ మాల్స్ వాణిజ్య భవనాల వద్ద అవగాహన కార్యక్రమాలు, 20వ తేదీన అగ్నిమాపక కేంద్రాల్లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు వేడుకలు జరుగుతాయని వివరించారు. ఈ సమావేశంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కె. జయపాల్ రెడ్డి, హనుమకొండ అగ్నిమాపక కేంద్రం అధికారి ఎ. నాగరాజు, వరంగల్ ఇన్చార్జి వరంగల్ అగ్నిమాపక అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ



చెన్నూర్, ఏప్రిల్, 13 (జనం సాక్షి) : మండలంలోని సుద్దాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పరీక్షా ప్యాడ్స్ ఉపాధ్యాయుడు మేకల రామస్వామి పంపిణీ చేశారు. విద్యార్థులకు బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో నడవాలని చిన్నారులకు అంబేద్కర్ జీవిత సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపారు.

## వల్మిడి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పాలకుర్తి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు మొదటిరోజు స్వామివారి ఆలయ ప్రవేశం, మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా అధ్యయనోత్సవముతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విశ్రాంతి సమావేశం భవనానికి భూమిని కేటాయించాలి

- రిటైర్డ్ మండల అధ్యక్షులు సామల లింగమూర్తి



భీమదేవరపల్లి, ఏప్రిల్ 13(జనం సాక్షి) : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలో ప్రజా గ్రంథాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భీమదేవరపల్లి మండలం శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల మండల అధ్యక్షులు సామల లింగమూర్తి మాట్లాడుతూ ముల్కనూర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 89లో గల సుమారు 15 ఎకరాలు విస్తీర్ణం కలదు అందులో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు విశ్రాంతి సమావేశ భవనంకు రెండు గుంటల కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు మార్పటి చెన్నారెడ్డి,కొడకండ్ల రాజిరెడ్డి,దేవరాజు లింగయ్య,సి.ఎల్లయ్య వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## రాజీ లేని సమరశీల పోరాటాల రథసారధి టిఎస్ యూటీఎఫ్

- రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్



తొర్రూర్ టౌన్ : ఏప్రిల్ 13 ( జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ , విద్యారంగా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటిఎఫ్ ) రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ అన్నారు. టిఎస్ యూటిఎఫ్ 11 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని తొర్రూర్ మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి కె భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహాస్వామి ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న రాజులేని పోరాటాలు పాలకుల ఆగ్రహానికి గురై 2019 నుండి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఆన్ డ్యూటీ సౌకర్యం నిలిపివేసిన, వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పత్రికల్లో వార్తలు రాసి బెదిరించిన భయపడకుండా, పాలకులకు సరెండర్ కాకుండా నిరంతరం ఉపాధ్యాయుల పక్షాన నికరంగా నిలబడి పోరాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, జిల్లా కోశాధికారి కె నాగమల్లయ్య, వివిధ మండలాల బాధ్యులు యు. వెంకటేశ్వర్లు, గుర్రం శేఖర్, కె .యాకయ్య, కె. వంశీ కృష్ణ, ఓ. చైతన్య , జంపన్న, ఎం. శ్రీనివాస్ రెడ్డి, పివిఎన్ స్వామి, కె. లింగరాజు, ఆర్ విజయ్ కుమార్, చిరంజీవి, ఎండి నాగుల్ మీరా, జి వనజ, ఎ అజయ్, జనార్దన్, రవి, వెంకన్న , రాజన్న, ఇ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వల్మిడి దేవస్థానానికి పల్లకి, వాటర్ కూలర్ అందజేత



పాలకుర్తి, ఏప్రిల్ 13 (జనం సాక్షి) మండలంలోని వల్మిడి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయానికి హన్మకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన పింగిలి సంజీవరెడ్డి- కవిత,దాసరి శ్రీనివాస్- కల్పనా దేవి దంపతులు స్వామి వార్లకు రూ. 1లక్ష విలువైన పల్లకి,మరియు రూ50 వేల విలువైన వాటర్ కూలర్ ను అందజేసినట్లు శనివారం ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల తవ్వకాల్లో ఏడుగురిపై కేసు

చిట్యాల ఏప్రిల్ 13 (జనంసాక్షి) : గుప్త నిధుల తవ్వకాల్లో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన వరికోల్ పల్లెలో గుప్త నిధులు తవ్వకాలు జరిగాయని గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించగా గ్రామానికి చెందిన వంగల రమేష్, గోవిందుల రాజయ్య, వల్లపు జనార్దన్ ,గోవిందుల సదయ్య, చెక్క రమేష్, గుండెబోయిన సదయ్య, అందుకు తండా గ్రామానికి చెందిన దామెర శెట్టి వీరయ్య లపై కేసు నమోదు చేసి వెంకటేశ్వర స్వామి ,లక్ష్మీదేవి ల విగ్రహాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఘనంగా అనఘస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- కుంభాభిషేకం నిర్వహించిన శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి
- మొక్కులు చెల్లించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ



రేగొండ,ఏప్రిల్13(జనం సాక్షి) : మండలంలోని చిన్నకోడపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆలయంలో అనఘస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి హాజరై కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయంలో అనఘ స్వామి, అనఘ దేవి విగ్రహాలతో పాటు, సచ్చిదానంద గణపతి, హనుమాన్ విగ్రహం, రాజరాజేశ్వరి మాత, కుకిటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో వేద పండితులు మంత్రోచ్చారణ నిర్వహించి, స్వాముల వారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల యంలో హెూమాలు కాల్చి, అభిషేకాలు చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దత్త విజయానంద స్వామి తో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామన రావు, అర్జున్ రావు, ప్రసాద్, బండారి సదానందం, బండారికుమార స్వామి, సాధు మహేందర్, బొట్ల లక్ష్మీ రాజం, సాధు ధర్మేందర్, బండారి రవీందర్, ఆరే సుధాకర్, సాధు సదానందం తది తరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయ్యాలి



ఏటూరునాగారం, ఏప్రిల్ 13(జనంసాక్షి) : ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చెయ్యాలని అంబేద్కర్ వాది పల్లె నాగరాజు అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా పల్లె నాగరాజు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర రాజన్న పోరిక శంకర్, పబ్బు వెంకటేశ్వర్లు, అక్బర్ పాషా, చాట్ల రవి, తొంగల వెంకటేశ్వర్లు, పోరిక రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నల్లబెల్లి ఏప్రిల్ 13 (జనం సాక్షి): ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. రంగాపురం గ్రామానికి చెందిన భూమా రవి (40) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య మంజుల, కుమారుడు, కూతురు ఉన్నారు. ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వైభవంగా సామూహిక అక్షరాభ్యాసం

## పిల్లలచే అక్షరాలు దిద్దించిన అర్చకులు

### వరంగల్ జ్ఞాన సరస్వతి దేవాలయంలో కార్యక్రమం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవా లయ సమీపంలో గల జ్ఞాన సరస్వతి దేవి జీవితంలో శనివారం శ్రీ పంచమి సం దర్భంగా వైభవంగా సామూహిక అక్షరా భ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన్ అయ్యగారు ఆధ్వర్యంలో నగరంలోని పలువురు కుటుంబ సభ్యులు తమ పిల్లలతో వచ్చి సరస్వతి దేవి సాక్షిగా అక్షరాభ్యాసం నిర్వహించారు. అంతకుముందు ప్రధాన అర్చకులు పవన్ అయ్యగారు ముందుగా గణపతి పూజ, సరస్వతి మాత పూజ నిర్వహించారు. అనంతరం పిల్లలచే పలుకులపై అమ్మవారి సన్నిధిలో అక్షరాలు దిద్దించి, చక్కని చదువులతో జ్ఞాన సంపదతో అభివృద్ధిలోకి రావాలని ఆశీర్వాదాలు అందించారు.

# పద్మశాలీల అభివృద్ధికి కృషి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 12 (జనం సాక్షి)** పేద మధ్యతరగతి పద్మశాలీల అభివృద్ధి కోసం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసినట్లు కమిటీ అధ్యక్షులు దాసి రాందేవ్ తెలిపారు. ఈ మేర కు ఆయన సమావేశం నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా రాందేవ్ మా ట్లాడుతూ పద్మశాలి విద్యా ర్థులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా పద్మశాలిల ఆరోగ్యం కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. అంతేకాకుండా పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు తీసుకోనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అంకం వైకుంఠం, అంకం కోశాధికారి మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు

# హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు మంత్రి సురేఖను

## ఆహ్వానించిన నిర్వాహకులు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)** హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడి యం లో 'తెలంగాణ హ్యాండ్ బాల్ టాలెంట్ హంట్' పేరుతో ఏప్రిల్ 24 నుంచి 27 వరకు నిర్వ హించనున్న అం డర్ 15 బాలుర క్రీడలకు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ అటవీ, పర్యా వరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని నిర్వాహకులు ఆహ్వానిం చారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ నిర్వాహకులతో కలిసి ఆవిష్క రించారు. హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ సంయుక్తంగా ఈ క్రీడలను నిర్వహించనున్నారు. హ్యాండ్ బాల్ గేమ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కన్వీనర్ కాసర్ల ఇంద్రసేనారెడ్డి, నిమ్మల సుధీర్ తదిత రులు ఈ సందర్భంగా మంత్రిని కలిసారు.

# ఘనంగా శ్రీపాద రావు వర్ధంతి



**మల్హార్, ఏప్రిల్ 13(జనంసాక్షి)**శనివారం రోజు మలహర్ మండలం లోని కొయ్యూరు లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీపాద రావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్, అజాత శత్రువు,స్వర్గీయ దుద్దీళ్ళ శ్రీపాద రావు 25 వ వర్ధంతి సందర్భంగా కొయ్యూరు లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చింతల పల్లి మలహర్ రావు,పిఎసిఎస్ డైరెక్టర్స్ ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, మాజి వార్డ్ సభ్యులు కుంట సదానందం ముదిరాజ్, మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ములుగు సీఐ రంజిత్ కుమార్



**ములుగు బ్యూరో,ఏప్రిల్13(జనం సాక్షి):-**ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాలను శనివారం రో జున అగ్నిమాపక కేంద్రాధికారి ఎండి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవాల భాగంగా శనివారం రోజున పోస్టర్ ఆవి ష్కరణ కార్యక్ర మంలో ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ అగ్ని మా పక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. తదనంతరం వారు మా ట్లాడుతూ 1944 ఏప్రిల్ 14 ముంబైలోని విక్టోరియా రాక్ యార్డ్ నౌకలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్ని మాపక దళ సిబ్బంది కర్తవ్య విధి నిర్వహణలో అమరులైన కారణ ంగా వారి స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు ఈ అగ్నివాక వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు దానిలో భాగంగానే శనివారం ములుగు అగ్నిమాపక కేంద్రంలో అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. అంతే కాకుండా ఈ వారోత్సవాల్లో ఏప్రిల్ 14 నుండి 20 వరకు రోజురో జువారిగా స్కూళ్లు,కాలేజీలు,గ్యాస్ గోదాములు,రైస్ మిల్లులు,పత్తి మిల్లులు ,సిని మా టాకీసులు,పెట్రోల్ పంపులు,సూపర్ మార్కెట్, బస్టా ండ్ ప్రాం గణం లో,ఆసుపత్రులు మరియు జన సాంద్రత ఎక్కువ ఉ న్న ప్రదే శాలకు వెళ్లి అగ్ని ప్రమాదం జరగకుండా మరియు అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన నివారణ చర్యలు ఏ విధంగా ఉంటాయో అగ్ని మాపక సిబ్బంది వారి యొక్క విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా చేస్తూ వారోత్సవాలను కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక ఎల్ఎఫ్, పి.మధు సుధన్ డ్రైవర్ ఆపరేటర్, ఆర్.భార్గవ్ పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు



## ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)** ద్విచక్ర వాహనదారులు కం పెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలా ంటి మార్పు చేసిన వాహన దారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసు కోబ డుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు శనివారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కం పెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన 25పైగా ద్విచక్రవా హనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో పాటు వాహనదారులకు భారీ మొత్తం లో జరిమానాలు విధించారు. అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్స ర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలు ష్య నియంౖ తణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగిం చుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని.. అలాగే త మ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలె న్సర్ల మార్పుకు ప్రోత్సహిం చవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు షుకూర్ పాషా, శ్రీధర్ నాగబాబు, ట్రాఫిక్ ఎస్.ఐలు యుగేందర్, ఉమాకాంత్, సూర్యనారాయణ మరియు ఆర్ఎస్ఐలు పూర్ణచందర్ రెడ్డి, నాగరాజు, రమేష్, మనో జ్ మరియు వేణు పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



## ఘనంగా స్వయం పాలనా దినోత్సవం

**వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్13(జనం సాక్షి):-**నారాయణపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవంతో పాటు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు వీడ్కో లు సమావేశం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా డి.ఐశ్వ ర్య, మం డల విద్యా శాఖాధికారిగా ఎస్ .క్రాంతికుమార్,జిల్లా విద్యాశాఖాధికారిగా ఎన్.వరుణ్ లు వ్యవహరించారు .ఉపాధ్యా యులుగా లక్ష్మణ్, రాఘవ ,అభిరామ్ ,నిక్షిత, నక్షత్ర,దినేష్,శ్రీకాంత్,మమత,తేజస్విని,ఉత్త మాచారి,శ్రీవిద్య,క్రిష్ లు తరగతులు నిర్వహించారు. అనంతరం జరిగిన వీడ్కోలు సమావే శంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి.ఓదెలు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నత స్థానం గురువు దని,అటువంటి గురువుగా వ్యవహరించడం గొప్ప వరమని తెలిపారు. భావి భారత నిర్మా ణంలో విద్యార్థుల పాత్ర కీలకమైందని, విద్యార్థులందరూ మహనీయుల జీవితా లను ఆదర్శంగా తీసుకుని విద్యార్థి దశలోనే నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరుచుకుని,ప్రణాళికా బద్ధంగా విద్యనభ్యసించాలని కోరారు. సాధారణ విద్యతో పాటు రాజ్యాంగ విలు వలను పాటిస్తూ,దేశభక్తి,భారత దేశ సంస్కృ తి సంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ గౌరవించి నడుచుకోవాలన్నారు. ప్రపంచ యువతకు ఆదర్శమైన స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులందరూ కెరటం వలె తను ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో సామాజిక విలువలు వేగంగా క్షీణిస్తున్నాయని,వాటిని తిరిగి పునరుద్ధరించే బాధ్యత నేటి విద్యార్థులదేనని,అందుకు ప్రతీ ఒక్క విద్యార్థి కంకణ బద్ధులు కావాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కమలాకర్,వెంకటేష్,వనిత,వెంకటేశ్వర్లు,కృ ష్ణంరాజు,శ్రీధర్ రెడ్డి మరియు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడితే కఠిన చర్యలు

## సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించండి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



జనగామ బ్యూరో, ఏప్రిల్ 13(జనంసాక్షి ): శనివారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని మండలాల రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్ తో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్. చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం.. ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్‌సిఐ (FCI)కి ఇవ్వాల్సిన సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు. ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తిచేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని లారీ కాంట్రాక్టర్స్ ను ఆదేశించారు. ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు. ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ 35 శాతంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన నాయి బ్రాహ్మణులు



స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 13 , ( జనం సాక్షి ) :తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ని తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం (కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం) అధ్యక్షుడు వెంకన్న, ఉపాధ్యక్షుడు కొలిపాక సతీష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను, మంత్రి పొన్నం ప్రభాకర్ ను శాలువాల తో ఘనంగా సన్మానించారు. నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొలిపాక సతీష్ మాట్లా డుతూ రాష్ట్రంలో నాయీబ్రాహ్మణులకు ఫెడరేషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎంఎల్ సీ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పిం చాలని కోరారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కల్లో జడ్పిటిసి, ఎంపిటీసీ,సర్పంచ్ పదవుల్లో పోటీ చేసేందుకు నాయీబ్రాహ్మణులకు అవకాశంకల్పించాల ని కోరారు. అలాగే మార్కెట్ చైర్మన్ పదవులతో పాటు రాష్ట్రంలో 2కార్పొరేషన్ చైర్మన్ పదవులతో కొన్ని రాష్ట్ర స్థాయి డైరెక్టర్ గా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందిఅన్నారు.ఈసందర్భంగా మంత్రులు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోసలహాదారు శ్రీహరి,వేములవాడ వెంకట స్వామి, వేణు గోపాల్,విజేందర్,శ్యామ్, కిరణ్, మల్లికా ర్జున్ ,రాఘవ,వాసు,నగేష్,రవి,కిరణ్,వెంకట్ రావ్, శ్రీనివాసరావు ,సందీప్, పరమేష్ ,తదితరులు పాల్గొన్నా రు.

# నియోజకవర్గ సోషల్ మీడియ కో కన్వీనర్ గా గుర్రపు సాయి ప్రసాద్



స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 13 , (జనం సాక్షి) :సంస్థాగత నిర్మాణంలో భాగంగా భారతీయ జనతా పార్టీని అభివృద్ధి చేసే దిశలో భాగంగా మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన గుర్రపు సాయి ప్రసాద్‌ని నియోజకవర్గ ఐటి, సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమించడం జరిగిందని బిజెపి పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గుర్రపు సాయి ప్రసాద్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశ మంత రెడ్డి మాట్లాడుతూ ఈరోజు నుంచి పార్టీ అభి వృద్ధి కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పథకాలను సామాజిక మధ్యమాల ద్వారా రాజాల్లోకి తీసుకెళ్లాలని, బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయలని అన్నారు. నూతనం గా ఎన్నికైన నియోజక వర్గసోషల్ మీడి య కోకన్వీనర్ గా గుర్రపు సాయి ప్రసాద్ మాట్లా డుతూ జిల్లా అధ్యక్షుని ఆదేశానుసారం పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని అన్నారు. తనకి అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డికి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌కి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా 11వ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం



గంగారం ఏప్రిల్ 13 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గంగారం మండల కేంద్రము లో జిల్లా కార్యదర్శి మల్లం వీరస్వామి పతాకావిష్కరణ చేసినార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ ఈసం నారాయణ, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# అమ్మవారికి ఘనంగా పంచామృత అభిషేకము పాల్గొన్న

## జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి



స్టేషన్ ఘన్పూర్ ,ఏప్రిల్13 , (జనం సాక్షి ) : మండలంలోని తాటికొండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ పంచమి శనివారం రోజు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు అర్చకుడు జీడికంటి వరుణా చార్యులు శ్రీ కనకదుర్గ అమ్మవారికి పంచామృత అభిషేకము, అలంకరణ, నిత్యార్చన కార్యక్రమాలు ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్ర మానికి జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జడ్పిటిసి మార పాక రవి దంపతులు, ఆలయ ధర్మకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా జెడ్పి స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపా క రవి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండేలా అమ్మవారు దీవించాలని కోరడం జరిగింది అన్నారు. అదేవిధంగా యువత చెడు వ్యస నాలకు లోను కాకుండా, మంచి మార్గంలో నడుస్తూ పై చదువులు చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని అమ్మవారిని కోరడం జరిగిందిఅన్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, ధర్మకర్తలు పండుగ రాజేశ్వర్, పండుగ కనకయ్య, పం దుగ బుచ్చయ్య, నీల శ్రీనివాస్, పండుగ ఉప్పలయ్య, రాజా శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన

## కలెక్టర్ పి. ప్రావీణ్య



వరంగల్ ప్రతినిధి: ఏప్రిల్ 13 (జనం సాక్షి)అగ్నిమాపక వారో త్సవాల పోస్టర్‌ను కలెక్టర్ పి. ప్రా వీణ్య శనివారం వరంగల్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారో త్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి,హన్మకొండ, వరంగల్ జిల్లాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కవాత్ నిర్వహించిన ఎస్ఐ సాయిబాబు



భీమదేవరపల్లిఏప్రిల్13(జనం సాక్షి ) పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతా వరణంలో ఓటు హక్కు వినియోగించుకునేల ప్రజలకు భరోసా కల్పించేందుకు భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం కొత్తకొండ ముత్తారం కొత్తపెల్లి భీమదేవరపల్లి ముల్కనూర్ వివిధ గ్రామాలలో శుక్రవారం ముల్కనూర్ ఎస్సై సాయిబాబు,కేంద్ర పోలీసు బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఎస్ఐ మాట్లాడుతూ ఓటు హక్కు ను సక్రమంగా వినియోగించుకునేలా ఆత్మ స్థైర్యాన్ని కల్పించేందుకు కేంద్ర పోలీస్ బలగాలు కవత్ నిర్వహించమని అన్నారు.ఎలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసినచో చట్ట ప్రకారం శిక్షార్హులు అయితారని ఎస్సై తెలిపారు. పలు పార్టీల నాయకులు కార్యకర్తలు గాని ఎలాంటి అల్లర్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎలాంటి హాని కలిగించిన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ తిరుపతి వెంకన్న పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బొలెరో వాహనాలు ఢీకొనడంతో ఐదుగురికి గాయాలు



**నెరడిగొండ ఏప్రిల్13( జనంసాక్షి)**ఘోర రోడ్డు ప్రమాదం 44వ నంబర్ జాతీయ రహదారిపై కొర్టికల్ గ్రామ సమీపంలో ట్రాక్టర్ బొలెరో అను రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఐదు గురికి గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.వివరాలు శనివారం రోజున సాయంత్రం మం డలంలోని కొర్టికల్ గ్రామ సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై బొలెరో వాహ నంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు యూపీ నుండి కర్ణాటక వైపు ప్రయాణిస్తున్న క్రమంలో రాంగ్ రూట్లలో కొర్టికల్ గ్రామ సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై వస్తున్న ఓ ట్రాక్టర్ ట్రాలీని బొలెరో ఢీకొనడంతో ఒకే కుటుంబ సభ్యులు ఐదుగురు గాయపడ్డారు. అందులోని బిట్టు(12)అను బాలుడి పరిస్థితి విషమంగా ఉండ టంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు.ట్రాక్టర్ డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాలేదు.ఇట్టి రోడ్డు ప్రమాదం జరిగిన ఘటనపై విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు.

## కేంద్ర బలగాలతో పోలీస్ కవాత్



**భీమదేవరపల్లిబీఏప్రిల్13(జనం సాక్షి )** లోకసభ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావ రణంలో ఓటు హక్కు వినియ్హెగించుకునేల ప్రజలకు భరోసా కల్పించేందుకు భీమదేవరపల్లి మండలంలోని మంగళపల్లి రత్నగిరి గాంధీనగర్ మాణిక్య పూర్ వివిధ గ్రామాలలో శనివారం ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో,కేంద్ర పోలీసు బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఓటు హక్కు ను సక్రమంగా వినియోగించుకునేలా ఆత్మ సైర్యాన్ని కల్పించేందుకు కేంద్ర పోలీస్ బలగాలు కవత్ నిర్వహించమని అన్నారు. ఎలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసినచో చట్ట ప్రకారం శిక్షార్హులు అయితారని ఎస్సై తెలిపారు. ముఖ్యంగా గ్రామాల యందు మత్తు పానీయాలు బెల్ట్ షాపులు గంజాయి గుట్కా లాంటి వారిపై సెక్షన్ నిబంధన ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడును.పలు పార్టీల నాయకులు కార్యకర్తలు గాని ఎలాంటి అల్లర్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి హాని కలిగించిన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై నీలోజ్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేష్, పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



**నర్సంపేట జనం సాక్షి ( ఏప్రిల్ 13)** నర్సంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా ముందుగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల వివరాలతో పాటు పెండింగ్ కేసులు, స్టేషన్ పనితీరును పోలీస్ కమిషనర్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న నర్సంపేట రూరల్ ఇన్స్ స్పెక్టర్ రాజగోపాల్ ను అడిగి తెలుసుకున్నారు.

## డిఎం Mఅమృత ఆదేశాల మేరకు ప్రయాణికులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు



భైంసా ఏప్రిల్ 13 జనం సాక్షి నిర్మల్ జిల్లా, తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్య ంలో శనివారం రోజు కుభీర్ మండల ంలో బస్టాండు నందు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించటం జరిగి ంది.డిపో మేనేజర్ యం.అమృత ఆదేశాల మేరకు కుబీర్ మండలలో సేఫ్టీ వార్డెన్ బర్కతుల్లా మరియు సూపర్వైజర్ ఆనంద్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు నిబంధనలను పాటించాలని అలాగే ప్రయాణికుల సౌకర్యం ప్రవేశపెట్టిన గమ్యం యాప్ ని అందరూ వినియోగించి బస్సు యొక్క సమయపాలనను తెలుసుకోవాలని కోరడం జరిగింది. ఇందులో రహదారి భద్రత మరియు గమ్యం యాప్ గురించి ప్రయాణికులకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో TI3 M.A.HAQ, సేఫ్టీ వార్డెన్ బర్కతుల్లా,. ఆనంద్ పాల్గొనడం జరిగినది.

# కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించాలి

**దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం**

**వరంగల్ ఎంపీగా కడియం కావ్యను గెలిపించాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**టేకుమట్ల.ఏప్రిల్13(జనంసాక్షి)** దేశానికి ప్రస్తుతం రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని ఆయన ప్రధాని కావాలంటే వరంగల్ ఎంపీగా కడియం కావ్య గెలిపించాలని భూపాలపల్లి శాసనసభ్యుడు సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. టేకుమట్ల మండలంలోని అసిరెడ్డిపల్లె గ్రామ శివారులోని అమ్మ గార్డెన్లో శనివారం కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో గ్యారంటీలను అమలు చేశామన్నారు.చిన్న సన్నకారు రైతుల ఖాతాలో రైతుబంధు వేసామ న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కేంద్రంలో బీజేపీ పార్టీ పదేళ్ల అధికారంలో ఉండి రాష్ట్రనికి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోగా 32 వేల ఉద్యోగాలను కల్పించిదన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం,రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల ఆదరణను పొందుతుందని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ కార్యదర్శి కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి,జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్, జిల్లా నాయకులు అప్పం కిషన్,మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, యూత్ నాయకులు క్రాంతి,యశ్వంత్,శ్రీకాంత్, అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**మంగపేట ఏప్రిల్ 13(జనం సాక్షి)**టీఎస్ యూటీఎఫ్ 11వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.మండలంలోని చుంచుపల్లి ఆశ్రమ పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యే క సమావేశంలో ఆ సంఘం మండలశాక అధ్యక్షుడు గుండం పురుషోత్తం యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సమేశాన్ని ఉద్దేశించి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే ఏకైక సంఘం యూటీఎఫ్ అన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఎన్నో ఉపాధ్యాయ సమస్యల్ని ప్రభుత్వంతో పోరాడి సాధించిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిన టెట్ సమస్యను యూటీఎఫ్ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే 2010 కంటే ముందే నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు పదోన్నతులు కల్పిస్తూ బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. డిఏ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈసి అనుమతులు తీసుకుని తక్షణం ఉపాధ్యాయులకు రెండు డిఏలను మంజూరు చేయాలని డిమాండ్ సమ్మారావు డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ములకాల వెంకటస్వామి, నాయకులు చింత కృష్ణమూర్తి, మొడెం హన్మంతరావు, చుంచుపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయులు చేలా శాంత కుమారి, ఇర్ప వేణు, నరసింగరావు, రూప తది తరులు పాల్గొన్నారు.

# 6 వ అంగన్వాడి సెంటర్ లో ఘనంగా స్కూల్‌డే




**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 13 , (జనం సాక్షి ) :**మండల కేంద్రంలోని 6 వ అంగన్వాడీ సెంటర్ లో అంగన్వాడీ స్కూల్ డే అంగన్వాడి టీచర్ మునిగాల రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి చిన్నారులు కొత్త బట్టలు వేసుకొని అంగన్వాడి సెంటర్ కు ప్రత్యేకంగా తయారయ్యి వచ్చి వారు ప్రదర్శించిన ప్రదనపట్ల డైలీ ఆక్టివిటీస్ చేసి విధానం బట్టి వారిని అభివృద్ధి ని అంచ నా వేయడం ద్వారా అబివృద్ధి పరిశీలన పత్రం తయారు చేసి అందజేసారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రాణి మాట్లాడుతూ పిల్లలు ఈ సంవత్సరం అంతా అంగన్వాడీ సెంటర్ లో చేసిన దానిపై డిస్కషన్, పిల్లలు తయారు చేసిన వాటిపై మాట్లాడడం, మీ పిల్లల అభివృద్ధి అంచనా చేసిన బుక్స్ చూపించడం,పరిశీలన పత్రంఇవ్వడం ,పిల్లల సాంస్కృ తిక కార్యక్రమంల నిర్వహణ, డిపార్ట్మెంట్ ద్వారా వచ్చిన మెటీరియల్ ప్రదర్శన ,అంగన్వాడీ టీచర్ తయారు చేసిన టీచింగ్ , లెర్నింగ్ మెటీరియల్ చూపించడం అంగన్వాడీ సెంటర్ లో లోటు పాట్లు ఏమైనా తల్లులు వాళ్ళ పిల్లలు అనుభవాలు పంచు కోవడం తదితరకార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మునిగాల రాణి, తల్లులు, చిన్నారి చిన్నారులు తదిత రులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

## ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

## మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్





**డోర్నకల్/సీరోల్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలోని సక్రంనాయక్ తండా గ్రామంలో బొడ్రాయి ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు భాగంగా శనివారం ఆయురారోగ్యాలతో, పశు సంపద, పాడి పంటలతో పచ్చగా గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ శ్రీ శీతల పరమేశ్వర(నాభిశిలా బొడ్రాయి), శ్రీ అభయ ఆంజనేయ స్వామి నూతన దేవాలయం, ధ్వజస్తంభం, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు,జంట నాగులు ల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్సీ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బ కాయలు కోట్టి శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఆలయకమిటీ సభ్యులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ నెహ్రూరాథోడ్, స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్,మండల అధ్యక్షుడు కొండపల్లి రఘురాం రెడ్డి,భారాస నాయకులు గూగులోత్ శ్రీరామ్ నాయక్,పెద్ది వెంకన్న గౌడ్,తోట రమేష్, వివిధ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ధాతలు, హిందూ బంధువులు, భక్త మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరికి పాల్పడుతున్న మైనర్ దొంగ అరెస్ట్



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)** ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న మైనర్ దొంగను సిసిఎస్ మరియు మట్టేవాడ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్ చేసారు. దొంగ నుండి పోలీసులు మూడు లక్షల రూపాయల విలువ గల నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు.ఈ అరెస్ట్ కు సంబందించి వరంగల్ ఏసీపీ నాందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ హనుమకొండ నగరానికి చెందిన మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించుకునే లక్ష్యంతో ద్విచక్ర వాహన చోరీలకు సిద్ధపడ్డాడు. తాళం వేసి పార్కింగ్ లో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. ఇందులో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చోరీలు, మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చోరీకి పాల్పడ్డాడు. ఈ ఈ వాహన చోరీల పేపర్ మతమైన పోలీసులు తమకు అందుబాటులో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితుడిని గుర్తించారు. ఉదయం సిసిఎస్ మరియు మట్టెవాడ పోలీసులు పోతన జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నిండితుడుని పోలీసులు తనిఖీ చేసి విచారించగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్లుగా అంగీకరించడంతో పోలీసులు నిందితుడి ఇంటి మరో మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. మైనర్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిస్, మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, సిసిఎస్ ఎస్. ఐ సంపత్, ఐ. డి అసిస్టెంట్ సల్మాన్ పాషా, సిసి ఎస్ హెడ్ కానిస్టేబుళ్ళు మున్నా, వేణుగోపాల్,రవి, కానిస్టేబుళ్లు రాములు, చంద్రశేఖర్ లను ఏసీపీ నందిరామ్ నాయక్ అభినందించారు.

# మందకృష్ణ మాదిగని విమర్శించే అర్హత కడియం కు లేదు



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 13, (జనం సాక్షి)** :అధికారం కోసం అధికార పార్టీ దగ్గర భజన చేసే కడియం శ్రీహరి కి,హ క్కుల కోసం పాలకపక్షాలను ఎదిరించే మంద కృష్ణ మాదిగ ని విమర్శించే అర్హత లేదని ఎంఎస్పి జనగామ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాజన ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గాదె శ్రీధర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు, ఇట్టి కార్యక్రమానికి గారు పాల్గొని మాట్లాడుతూ కడియం శ్రీహరి అధికార దాహం కోసం మాదిగరాజకీయనాయకుల్ని రాజకీయంగా ఎదగాకుం డా అడ్డుకొని మాదిగ ప్రజల్ని వంచించి మోసం చేసిన శ్రీహరి కూతురు కావ్యకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు తోటే బుద్ధి చెప్పాలని మాదిగ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగా ణలో 12 శాతానికి పైగా ఉన్న మాదిగలకు పార్లమెంట్ స్థానాల్లో అవకాశం కల్పించకుండా కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని, తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలలతో కుమ్మక్కై రేవంత్ రెడ్డి నమ్మిన మాదిగల్ని నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని ఇదే ధోర ణిని అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుంద ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, మహజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ కో ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు మంద శ్రీనివాస్ మాదిగ, చాడ ఏలియా మాదిగ, దర్శనాల రవి మాదిగ, అరురి శ్రీనివాస్ మాదిగ,నలిమల నాగరాజు మాదిగ,రడపాక అధాంమాదిగ, ఎంఎస్పి మండలం ఇంచార్జ్ గోవింద ఇసాక్ మాదిగ, బిఆర్ఎ స్ సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ మారపాక ప్రశాంత్, మచ్చ అబ్బయ్య మాదిగ, మేడ స్వామి మాదిగ, గాదపాక మహేందర్ మాదిగ, గుర్రం నవీన్ మాదిగ, నల్ల ఉపేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత



**ఖానాపూర్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)**ఎన్నికల నిబంధనలను అతిక్రమించి అక్రమంగా మ ద్యం తరలిస్తున్న ఆటో నెంబర్ టీఎస్21-2934 ను ఫ్ల యింగ్ స్క్వాడ్ టీం పట్టుకు న్నారు. శనివారం వాహన తనిఖీల్లో భాగంగా సర్కిల్ పరిధిలోని ఇక్బాల్ పూర్ ప్రధాన దారిలో ఈ వాహనాన్ని పట్టుకున్నట్లు వివరించారు. పట్టుబడ్డ వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ సైదారావు మాట్లాడారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించి ఎవరు ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని, శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెంబి మండల కేంద్రం నుండి దిమ్మదుర్తి గ్రామానికి ఈ మధ్యన్ని తరలిస్తున్నారన్నారు. కాగా పట్టుబడ్డ మద్యం విలువ సుమారు రూ.50,000/- ల వరకు ఉంటుందని వివరించారు. మద్యం కొనుగోలు దారు వినయ్ తో పాటు వాహన చోదకుడు మంచి కంటి మల్లేష్ లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సీఐతోపాటు ఎస్సై జి.లింబాద్రి, ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవీందర్, ఏఎస్ఐ లావుడియా దేవ్, కానిస్టేబుల్ ముజీబుద్దిన్ లు ఉన్నారు.

# శ్రీ సీతారామచంద్ర మూర్తి విగ్రహ ప్రతిష్టాపన



**చింతలమనేపల్లి: 13ఏప్రిల్ (జనం సాక్షి)** చింతల మానెపల్లి మండలంలోని దిందా గ్రామం లో శనివారం రోజున సీతరామచంద్ర స్వాముల వారి విగ్రహ ప్రతిష్టాపన దైవ సమానులైన బ్రాహ్మ ణులచే వేద మంత్రల నడుమ అంగరంగ వైభవ ంగా విగ్రహాలను వాడ వాడలా ఊరేగింపు నిర్వహి ంచిన అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శ్రీ అభయాంజనేయ స్వామి మందిరంలో పలువురు డంపతులచే హెూమలు నిర్వహించి మంగళ హారతులచే విగ్రహ ప్రతిష్ఠ చేశారు,ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలి



**చిట్యాల ఏప్రిల్ 13 (జనంసాక్షి)** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని జెడ్పి సీఈవో విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో జయశ్రీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల హెచ్ఎం లు , వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రెటరీ ల తో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో ఆయా గ్రామాల మహిళా సంఘం అధ్యక్షురాలు, పాఠశాల హెచ్ఎం ప్రతి ముగ్గురు విద్యార్థుల తల్లులతో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇకపై పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానంతోనే కొనసాగుత ుందన్నారు. జూన్ 13 లోపు ప్రభుత్వ పాఠశాలలో చేయాల్సిన మౌలిక వసతుల పనులను చేయాలన్నారు. అనంతరం వివిధ గ్రామాలలో నీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలని, వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్లకు ,పంచాయతీ సెక్రెటరీలకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ, ఎంఈఓ కోడెపాక రఘుపతి ,ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాద వర్ధంతి వేడుకలు



**మహదేవపూర్ ఏప్రిల్ 13( జనం సాక్షి )**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దీల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలను మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన పుట్టమధుకర్



**మహదేవపూర్ ఏప్రిల్ 13 (జనం సాక్షి )** మహదేవపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఒకరోజు ముందుగానే బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇన్చార్జి పుట్ట మధుకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీ యుల పవిత్ర మాసం సందర్భంగా మహనీయుల స్ఫూర్తి దీక్షలో భాగంగా అంబేద్కర్ జయంతి వరకు ఈ దీక్ష కొనసాగుతుందని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించడం జరిగిందని అన్నారు. భారతీయులకు రాజ్యాంగం ద్వారానే ఇన్ని హక్కులను కల్పించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అని ఉన్నత విద్యను చదివి పంచములోనే ఒక గొప్ప వ్యక్తిగా ఎదిగారని అన్నారు.ఆనతరం దీక్ష స్వీకరించిన వారందరి తో కలిసి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు కార్య ఓకర్తలు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## మడతపల్లి లో దొంగల బీభత్సం

### రెండు ఇండ్లలో చోరీ నగదుబంగారం అపహరణ



**రేగొండ,ఏప్రిల్13(జనం సాక్షి)**మండ లంలోని మడతపల్లి గ్రామంలో దొం గలు బీభత్సం సృష్టి ంచారు. రెండు ఇండ్లలో చోరీ చేసి నగదు, బంగా రాన్ని అపహరించుకుపోయారు. బాధి, తులు పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన శ్రీరాముల సంతోష్ తన తల్లి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి వెళ్లారు. ఇంటికి తాళం పెట్టి గ్రామ శివారులో ఉన్న కిరాణం షాపులో వారి కుటుంబ సభ్యులు పడుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న 30వేల నగలతో పాటు అర తులం బంగారాన్ని అపహరించకపోయినట్లు బాధితులు తెలిపారు. అదే గ్రామంలో శనివారం కొయ్యడ సంజీవ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్ళగా బీరువాలో ఉన్న ఐదువేల నగదు తో పాటు, బంగారం మాటీలు ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై ఎన్ రవికుమార్ దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లి క్లూస్ టీమ్ సీఐ రాజ్ కుమార్ బాధితుల ఇండ్లలో వివరాలు సేకరించారు. ఒకేరోజు గ్రామంలోని రెండు ఇండ్లలో చోరీ జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**రేగొండ, ఏప్రిల్ 13(జనం సాక్షి)**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. శుక్రవారం మండలంలోని భాగిర్తి పేట ఎక్స్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని డీసీఎం వ్యాన్ ఢీ కొట్టిన సంఘటనలో మహారాష్ట్రలోని గచ్చిరౌలి జిల్లా బాంబ్రా ఘాట్ మండలం శోభ నగర్ చెందిన లాల్స్ వాలే తిలామి అనే వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎంజిఎం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఎన్ రవికుమార్ తెలిపారు. లాల్స్ వాలే తిలామి మూడు వారాల క్రితం సెంట్రింగ్ పని నిమిత్తం వరంగల్ వచ్చినట్లు మృతిని బందువులు తెలిపారు. వరంగల్ నుండి భూపాలపల్లి వైపు టూ వీలర్ బండి పై వెళ్తుండగా బాగిర్తి పేట క్రాస్ వద్ద భూపాలపల్లి నుండి వరంగల్ కు వెళ్తున్న %ఐజవీ% వ్యాన్ %వీఎ13 ఱు% 7594 డ్రైవర్ అతివేగంగా వచ్చి ఢీ కొట్టినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య మాధురి లాల్ తెలామి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామీణ వైద్యులు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**జిల్లాలోని గ్రామీణ వైద్యులు (ఆర్. ఎం. పి. & పి. ఎం. పి.) తమ పరిధి ౦తికి మించి వైద్య సేవలు అందించకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు, గ్రామీణ వైద్యులు అందించవలసిన సేవలపై జిల్లాలోని ఆర్. ఎం. పి. పి. ఎం. పి. లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో వైద్య సేవలు అందించాలని, పరిమితికి మించిన వైద్యం చేయకూడదని తెలిపారు. గ్రామీణ వైద్యులు వైద్యం అందిస్తున్న కేంద్రంపై ప్రథమ చికిత్స కేంద్రం అని ఉండాలని, ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో పడకలు ఉండకూడదని, ఎలాంటి నమూనా మందులు ఉండకూడదని, ఎలాంటి యాంటిబయాటిక్స్ వినియోగించకూడదని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత కారణంగా వడదెబ్బకు గురైన బాధితులకు ప్రథమ చికిత్స అందించి సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలు, వడదెబ్బ బాధితులు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అత్యవసర సేవల నిమిత్తం 108 అంబులెన్స్ లను వినియోగించి ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే తరలించాలని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. వైద్యులు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రతాప్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, తెలంగాణ ఆర్. ఎం. పి., పి. ఎం. పి. సంక్షేమ సంఘం, అనుభవ వైద్య సంఘం ప్రతినిధులు, జిల్లాలోని 18 మండలాల నుండి మారుమూల ప్రాంతాలలో పని చేస్తున్న 285 మంది గ్రామీణ వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిరుతపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 13(జనం సాక్షి ):-** చిరుతపల్లి గ్రామంలో శనివారం ఉదయం నుండి బొడ్రాయి, గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట మహొత్సవాన్నిపూజారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా డప్పు కళాకారులతో డిజె చప్పుల్లతో విన్యాసాలు, ప్రత్యేక పూజలు, భారీగా తరలి వచ్చిన భక్తులతో చిరుతపల్లి గ్రామంలో ఆధ్యాత్మికంగా వెల్లివిరిసింది. బొడ్రాయి దాత కాంగ్రెస్ నాయకులు బాలసాని కృష్ణా ర్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాలసాని కృష్ణార్జున రావు మాట్లాడుతూ చిరుతపల్లి గ్రామంలో బొడ్రాయి, గ్రామ దేవతలు మైసమ్మ, అంజనేయస్వామి, పోతరాజు దేవతల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామానికి చెందిన మహిళా మణులు, గ్రామ పెద్దలు, యువత, పిల్లలు, పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో అందరు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యలతో తుల తుగాలని పూజకార్యక్రమాలు చేశారు. ఆధ్యాత్మికంగా మారిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోర్స నరసింహమూర్తి, ఎంపిటిసి కుర్సం సమ్మక్క, కాంగ్రెస్ నాయకులు బాలసాని కృష్ణార్జునరావు, గ్రామ పెద్దలు కోరం జానకి రావు, తాటి శెట్టి రాజన్న, ఇర్ప బాబు, చేలే వెంకటేష్,అ ట్టం సత్యం, కుర్సం మల్లేష్,యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పై ఆరోపణలు సరైనవి కావు



**నల్లబెల్లి ఏప్రిల్ 13 (జనం సాక్షి):** గత రెండు రోజులుగా కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోప ణలు సరైనవి కావని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటున్నదని దుష్ప్రచారం చేయడం బీఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. బీటీ రోడ్ల నిర్మాణ పనులను చేయకుండా కాంట్రాక్టర్లను, అధికారులను బెదిరించి పనులకు అడ్డుపడుతున్నాడని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై నిందలు వేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. నిజాలు తెలుసుకొని మాట్లాడాలని బీఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, మండల ఉపాధ్యక్షుడు కొమురారెడ్డి, మండల నాయకులు కృష్ణ,బౌసింగ్, రామ్మూర్తి, రవీందర్, మల్లయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.